


# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022




# ఆంధ్రప్రదేశ్ అగ్రపధాన నిలిచిన నాడే ... శ్రీ పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి



శతఘ్ని న్యూస్: సంకల్పం బలంగా ఉన్నప్పుడు... లక్ష్యం ప్రజా ప్రయోజనం అయినప్పుడు... నీ వెంట ఒక్కడూ లేకున్నా... ఒక్కడూ రాకున్నా విజయం సిద్ధించటం తధ్యమని శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారు నిరూపించి చూపారని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు మాట్లాడేవారంతా తెలుగుతల్లి నీడలో ఒక రాష్ట్రంగా కలిసిమెలిసి జీవించాలని తపించి తపించి తన ప్రాణాలను పణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి కారకుడైన ఆ అమరజీవి వర్ధంతి సందర్భంగా నా పక్షాన జనసేన శ్రేణుల పక్షాన ముకుళిత హస్తాలతో నీరాజనాలు అర్పిస్తున్నాను. త్యాగనిరతి మూర్తీభవించిన శ్రీ శ్రీరాములు గారు పాతికేళ్ల ప్రాయంలోనే భార్య, కుమారుడ్ని కోల్పోయి సంఘజీవిగా మారిపోయి తన జీవితాన్ని దేశం కోసం అర్పించుకోవడం ఆయనలోని త్యాగశీలతను ఈ ప్రపంచానికి చాటుతుంది. సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ శిష్యునిగా సేవలందిస్తున్న సమయంలో "శ్రీరాములు వంటి వారు మరో పదిమంది నాపక్కన ఉంటే ఈ దేశానికి స్వతంత్రాన్ని ఇంకా ముందే తీసుకొచ్చేవాడిని" అని మహాత్ముడు వ్యాఖ్యానించడం శ్రీ శ్రీరాములులోని దీక్షాదక్షతలు ఏ పాటివో అవగతమవుతాయి. శ్రీ శ్రీరాములు గారికి నిరాహారదీక్షలు కొత్తేమీ కావు. మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లోకి హరిజనులకు ప్రవేశం కల్పించాలని ఆయన కఠోర దీక్ష చేసి ఉన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలుగువాడికి ఒక జాతిగా గుర్తింపు లేక మద్రాసీలు అని పిలుపును సహించలేక ఒక్కడుగా నిరాహార దీక్షను ప్రారంభించి 58 రోజుల పాటు కఠోరంగా దీక్షను కొనసాగించి చివరికి ప్రాణాలు అర్పించారు. ఐదు పదుల వయస్సు నిండకుండానే తెలుగువారి కోసం తాను వెలుగుదివ్వెగా మారారు. ఇంతటి త్యాగ నిరతితో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ను రక్షించుకునే అవకాశం విజ్ఞులైన ప్రజల చేతిలో ఉంది. ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధితో వెలుగొందుతూ అగ్రపధాన పయనించినప్పుడే అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి నిజమైన నివాళి అని జనసేనాని అన్నారు.



# ఉక్కుమనిషి స్ఫూర్తితో ముందుకు సాగుతా

శతఘ్ని న్యూస్: మాట తప్పని... మడమ తిప్పని మహానేత శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావునికి నివాళులు అర్పిస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ధృడచిత్తం కారణంగానే సంపూర్ణ భారత్ ఆవిష్కృతం అయిందని చెప్పడం అతిశయోక్తి కాదు. సత్యం..ధర్మం.. ఆడిన మాట తప్పకపోవడం ఆయన నాయకత్వాన్ని ద్విగుణీకృతం చేశాయి. నిజాం రాజ్యంతోపాటు 555 సంస్థానాలు ఇండియన్ యూనియన్లో సమ్మిళితమవడానికి శ్రీ పటేల్ ఉక్కు సంకల్పమే మూలం. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీ పటేల్ లండన్ లో న్యాయవాద విద్యను అభ్యసించి తిరుగులేని న్యాయవాదిగా పేరుగాంచారు. అంతటితో ఆగక దేశ స్వాతంత్ర్యమే ధ్యేయంగా ఉద్యమ కాలంలో వీరోచిత పోరాటం చేశారు. స్వతంత్ర భారతావనికి హోమ్ మంత్రిగా, ఉపప్రధానిగా ఆయన అందించిన సేవలు నిరూపమానమైనవి. ముఖ్యంగా నిజాం రాజ్యంపై ఆయన సైనిక చర్య చేపట్టకపోయినట్లయితే ఎంతో మంది అమాయకులు రజాకార్ల దాష్టీకాలకు బలైపోవడమే కాక సంపూర్ణ భారతదేశ ఆవిర్భావం మరింత ఆలస్యమై ఉండేది. చట్ట సభలలోగాని, చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు "ఇచ్చిన మాట" ను తప్పకూడదని శ్రీ పటేల్ విశ్వసించడం ఆయనకు చట్ట సభల పట్ల ఉన్న గౌరవాన్ని తెలియచేస్తుంది. సంస్థానాలను భారతదేశంలో విలీనం చేస్తున్న సందర్భంలో రాజభరణం చెల్లించడానికి అంగీకరించి దానిని కొన్నాళ్లపాటు కొనసాగించి ఆ తరువాత రద్దు చేయడానికి ఉపక్రమించినప్పుడు ఆ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించి శ్రీ పటేల్ తనలోని సత్యనిష్టను ప్రదర్శించారు. చట్టసభలో ఇచ్చిన మాటను ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా అమలు చేయాలన్న శ్రీ పటేల్ రాజనీతిని కొనియాడవలసిందే. ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ శ్రీ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిగా నా రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానని మనస్ఫూర్తిగా తెలియచేస్తూ ఆయనకు ప్రణామాలు అర్పిస్తున్నానని జనసేనాని పేర్కొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 16 డిసెంబర్ 2022




# పట్టాదారు పాసుపుస్తకాల మీద ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు?



*ప్రభుత్వ చర్యలతో రైతుల్లో అనుమానాలు... ఆందోళన
*ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం రైతులకు నష్టం చేస్తోంది
*కౌలు రైతుల హక్కులను వైసీపీ కాలరాస్తోంది
*తుపానుతో నష్టం వాటిల్లినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు
*18న సత్తెనపల్లిలో రైతు భరోసా యాత్ర సభ
*తెనాలిలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: శ్రీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కొత్త చట్టం తీసుకువచ్చి కౌలు రైతులకు భరోసా లేకుండా చేశారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏడాదికో పాలసీ తెచ్చి ప్రణాళికాబద్ధంగా రైతులకు నష్టం చేస్తోందన్నారు. కొత్త చట్టంతో కౌలు రైతులకు ఎలాంటి హక్కులు లేకుండా చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతులకు జనసేన పార్టీ అండగా నిలుస్తోందన్నారు. కౌలు రైతు కుటుంబాలకు బాసటగా నిలిచే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ నెల 18వ తేదీన కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టి సుమారు 300 మంది కౌలు రైతు కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అందించనున్నట్టు చెప్పారు. బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా రైతాంగానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని ధైర్యం నింపారు. గురువారం సాయంత్రం తెనాలిలో మీడియాతో మాట్లాడారు. సత్తెనపల్లిలో నిర్వహించే కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ ను జిల్లా నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం వచ్చాక కౌలు రైతుల కష్టాలు పెరిగిపోయాయి. వారికి రావాల్సిన సబ్సిడీలు రావడం లేదు. ఆపద సమయంలో ప్రభుత్వం నుంచి స్పందన లేదు. పండించిన పంటకు కనీసం మద్దతు ధర ఇచ్చే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదు. శ్రీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఉన్న కౌలుదారు చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చి రైతుల్ని నిలువునా ముంచారు. గతంలో గ్రామ సభలో తీర్మానం చేస్తే కౌలు రైతుకి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సబ్సిడీలు అందేవి. విత్తనం నుంచి బ్యాంకు రుణాల వరకు అన్నీ వచ్చేవి. ఆ చట్టాలు మార్చేసి కౌలు రైతుకు ఈ ప్రభుత్వం ఎలాంటి హక్కు లేకుండా చేసింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందకుండా చేసింది.

*రైతు ఫోటో చిన్నది.. సీఎం ఫోటో పెద్దదా

మరోవైపు రైతుల సొంత పొలాలకు ముఖ్యమంత్రి ఫోటో వేసుకుని పాసు పుస్తకాలు ఇస్తున్నారు. భూమి రైతుది ఫోటో సీఎందీ. భూమి గల రైతు ఫోటో చిన్నది వేసి సీఎం ఫోటో పెద్దది వేశారు. అది ప్రభుత్వ ఆస్తి కాదు.. సీఎం ఆస్తి కాదు రైతులకు వారి తాతల దగ్గర నుంచి వచ్చిన ఆస్తి. ఇది రైతుల్ని అవమానించడమే. చాలా మంది రైతులు ఈ ప్రభుత్వం ఇచ్చే పాస్ పుస్తకాల మీద అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చెందుతున్నారు. అసలు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఏం హక్కు ఉందని ప్రశ్నిస్తున్నారు. కాలువలకు, రోడ్లకు మరమ్మతులు చేయలేరుగాని ప్రచార ఆర్భాటాలు మాత్రం బాగానే చేస్తారు. ఇలాంటి చర్యలు విరమించుకోవడం మంచిది.

*సీఎం సొంత నియోజకవర్గానికే భరోసా లేదు

శ్రీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు పాల్పడిన ఆ కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అందరికంటే ముందుగా స్పందించి రూ. 5 కోట్లు విరాళం ఇచ్చారు. ఆయన స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు దాతలుగా నిలబడ్డారు. పార్టీతో కలసి నడిచారు. కౌలు రైతు భరోసా యాత్ర మొదలు పెట్టి ఇప్పటి వరకు ఆరు జిల్లాల్లో పూర్తి చేశాం. ఆశ్చర్యకరమైన విషయం ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో 46 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇది చాలా బాధాకరమైన విషయం. నాయకత్వం వహించాల్సిన తీరు ఇది కాదు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే సొంత నియోజకవర్గంలో ప్రజలకు భరోసా ఉంటుంది. ఆ పరిస్థితి ఈ సీఎం గారి దగ్గర ఎక్కడా కనబడలేదు.

*అన్నపూర్ణగా పేరున్న గుంటూరు జిల్లాలోనూ రైతులు చితికిపోయారు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఈ నెల 18వ తేదీన సత్తెనపల్లి నియోజకవర్గంలో సభ నిర్వహించనున్నాం. అన్నపూర్ణగా పేరుగాంచిన గుంటూరు జిల్లాలో రైతాంగం చితికిపోయింది. మూడు నెలలుగా జనసేన పార్టీ కార్యాలయం నుంచి కౌలు రైతుల ఆత్మహత్యలపై కసరత్తు నిర్వహించాం. రైతు స్వరాజ్య వేదిక అనే ఎన్జీవోతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం కాపీలతో సహా సేకరించాం. జిల్లావ్యాప్తంగా మాకు వచ్చిన లెక్క 281 మంది కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది చాలా బాధాకరం. అన్నపూర్ణ లాంటి జిల్లాలో ఇది ఊహించని పరిస్థితి. గతంలో గుంటూరు జిల్లా రైతులు దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలిచి ఎంతో పేరు సంపాదించారు. ఆ పరిస్థితి నుంచి ఇలాంటి పరిస్థితికి దిగజారిపోవడం బాధ కలిగించింది. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఈ ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి. మిర్చి, పత్తి రైతులు ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా లేని పరిస్థితుల్లో భవిష్యత్తు మీద ఆందోళనతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తెనాలి నియోజకవర్గం నుంచి ఆరుగురు ప్రాణాలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా రోజుకి మరో నాలుగు చొప్పున వినతిపత్రాలు పార్టీ దృష్టికి వస్తున్నాయి. రాజకీయాలకు అతీతంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి జనసేన కార్యకర్త, జిల్లా రైతాంగం మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని కోరుతున్నాం.

*తుపాను నష్టం అంచనాకు రేపు తెనాలిలో క్షేత్ర స్థాయి పర్యటన

తుపాను కారణంగా తెనాలి, కొల్లిపర మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. మొదటి నుంచి చెబుతూనే ఉన్నాం రాష్ట్రంలో అతి పెద్ద స్కాం రైతు భరోసా కేంద్రాలే. రూ. 6300 కోట్లు ఖర్చు చేసి భవనాలు నిర్మించామని కాకి లెక్కలు చెప్పారు. ఆ మొత్తం ఏదో రైతుల కోసం ఉపయోగించి ఉంటే బాగుండేది. ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా రైతులకు నష్టం చేస్తోంది. రోజుకో కొత్త పాలసీ తెస్తూ ఇబ్బంది పెడుతోంది. తెనాలి, కొల్లిపర మండలాల్లో ఇప్పటి వరకు 900 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. 7 లక్షల 75 వేల క్వింటాళ్లకు 900 క్వింటాళ్లు మాత్రమే కొన్నారు. అది కూడా ఎన్నో ఆంక్షల నడుమ. ముందుగా బస్తాలు లేవన్నారు. తర్వాత తేమ అన్నారు. ఇప్పుడు కనీస మద్దతు ధర గురించి మాట్లాడడం లేదు. దళారులు రూ. 1250కి కొనుగోలు చేసి దాన్ని రైతు భరోసా కేంద్రాల్లో రాయించుకుంటున్నారు. ఒక్కో ప్రాంతంలో బస్తాకు రూ. 50-రూ. 100 వరకు రైతుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఆ మొత్తం ఎవరి కోసం? శుక్రవారం తెనాలి, కొల్లిపర మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకుంటాం. క్షేత్ర స్థాయి అధ్యయనం తర్వాత సత్తెనపల్లి సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతు సమస్యల మీద ప్రసంగిస్తారు.



*ప్రభుత్వం దిగి రావాలి

రైతు సమస్యలపై ప్రభుత్వం దిగిరావాలి. ఇచ్చిన హామీ మేరకు ప్రతి గింజా కొనుగోలు చేయాలి. తేమ శాతం, రంగుతో సంబంధం లేకుండా కొనే ఏర్పాటు చేయాలి. రైతాంగాన్ని పార్టీలు, కులాల వారీగా విభజించి చూడొద్దు. కొంత మందికే అవకాశం కల్పించడం అన్యాయం. ప్రతి రైతుని ఆదుకోవాలి.. నిలబడాలి.. ఇచ్చిన హామీ మేరకు డబ్బు వారి అకౌంట్లలో వేయాలి. గత ఏడాది 8 నెలలు గడచినా డబ్బులు ఇవ్వలేదు. ఇప్పటికీ వరి రైతులకు రూ. 320 కోట్లు బకాయిలు ఉన్నారు. ఈసారి ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో వారం రోజుల్లో రైతులకు ఖాతాల్లో డబ్బు పడే ఏర్పాటు చేయాలి. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దు. జనసేన అండగా ఉంటుంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ గాదె వెంకటేశ్వరరావు, శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, శ్రీ నయూబ్ కమాల్, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ విజయ్ శేఖర్, శ్రీ బండారు రవికాంత్, శ్రీ నేరెళ్ల సురేష్, శ్రీ ఇస్మాయిల్ బేగ్, శ్రీ ఆళ్ల హరి తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022




## జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా రాజమండ్రి సిటీలో పోస్టర్ ఆవిష్కరించిన అనుశ్రీ

**నియోజకవర్గాల వారీగా "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" జనంలోకి జనసేన పోస్టర్ల పంపిణీ కార్యక్రమం**



శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సిటీ, "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" జనసేన పార్టీ సింబల్ గాజు గ్లాసును మరియు జనసేన అధినేత చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రజలలోనికి బలంగా తీసుకెళ్ళేందుకు రూపొందించిన జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ గా జనసేన సింబల్ గాజు గ్లాసుతో కూడిన 15000 పోస్టర్లను ప్రచురించి కొన్ని నియోజకవర్గాలకు పంపిణీ చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల ఇంచార్జుల చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించే కార్యక్రమంలో భాగంగా గురువారం జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ వారి ఆఫీసులో "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" రూపొందించిన 3 రకాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అనుశ్రీ సత్యనారాయణ శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నాయుడు నిమ్మకాయలతో భేటి అయ్యి జనసేనను బలోపేతం చేసేందుకు మరియు శతఘి న్యూస్ ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" జనసేనను బలోపేతం చేసేందుకు మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకి చేరువ చేసేందుకు చేస్తున్న కార్యక్రమాల గురించి అనుశ్రీకి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యనారాయణ "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" మరియు శతఘ్ని న్యూస్ పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ గెద్దం నాగరాజు, ప్రధాన కార్యదర్శులు నల్లంశెట్టి వీరబాబు, పైడిరాజు, కార్యదర్శులు అల్లటి రాజు, గుణ్ణం శ్యాంసుందర్, జనసేన పార్టీ యువ నాయకులు బయ్యపునీడి సూర్య, మొండ్రేటి ప్రసాద్, విక్టరీ వాసు నర్సిపూడి రాంబాబు, శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నాయుడు నిమ్మకాయల పాల్గొనడం జరిగింది.








## జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 2023 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: మంగళగిరి: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, ప్రముఖ స్టాక్ మార్కెట్ ఎనలిస్ట్ నిఫ్టీ మాస్టర్ మూర్తి నాయుడు 2023వ నూతన సంవత్సర డైరీని అవిష్కరించారు. ఈ సందర్భంగా పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మూర్తి నాయుడు ని మీరు రెండు తెలుగు రాష్ట్రాలు గర్వించదగ్గ అర్థికవేత్తగాను, స్టాక్ మార్కెట్ ఎనలిస్ట్ గా ఎంతో ప్రాచుర్యం పొందారని, మీరు ఇలాగే దేశం గర్వించదగ్గ అర్థికవేత్తగాను, స్టాక్ మార్కెట్ లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ప్రశంసించారు.

## పైడమ్మ తల్లిని దర్శించుకున్న పెడన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పెడన: పైడమ్మ తల్లి ఉత్సవాలను పురస్కరించుకొని పెడన పట్నంలో ఉన్న పైడమ్మ అమ్మవారిని గురువారం జనసేన పార్టీ నాయకులు ఎస్ వి బాబు, బత్తిన హరి రామ్ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. 16వ శతాబ్దం కాలం నాటి నుండి పైడమ్మ అమ్మవారిని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు. పురాతనమైన ఆలయాల్లో పైడమ్మ అమ్మవారు ఆలయం ఒకటి. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేర్చొద్దని, తమ పాడిపంటలను రక్షిస్తుందని భక్తుల విశ్వాసం. పెడన నియోజకవర్గ ప్రజలపై పైడమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థిస్తూ.. శీరం సంతోష్, భీమవరపు పరమేశ్వరరావు, కనపర్తి వెంకన్న , దాసరి నాని, పినిశెట్టి రాజు, పేర్ని శంకర్, సాయి మరియు జనసైనికులు పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన జనసేన పార్టీ నెల్లూరు రూరల్

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ, ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ నందు గల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ తరఫున నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆ మహాపురుషుని స్మరిస్తూ జనసేన పార్టీ తరఫున వారికి నివాళులు అర్పిస్తున్నాం.వారు నాడు చేసిన త్యాగానికి ప్రతిఫలమే తెలుగు వారి ఘన కీర్తి. వారి స్ఫూర్తి కొంతైనా ఉంటే గత ప్రభుత్వాలకి ఉండి ఉంటే రాష్ట్ర విభజన పూర్తయి దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ఏర్పాటు వాదంలో ఎంత పక్షపాత వైఖరి నడిచిందో రాష్ట్రానికి ఏ విధంగా అన్యాయం జరిగిందో తెలిసికూడా రాష్ట్ర అభివృద్ధిలో విఫలమయ్యేవారు కాదు. ఇప్పటికి మూడు రాజధానులు అంటూ రచ్చ చేసిన వైసీపీ ప్రభుత్వం మూడు సంవత్సరాలైనా ఏ ఒక్క ప్రాంతాన్ని కూడా అభివృద్ధికి కృషి చేయలేదు. రానున్నది జనసేన ప్రభుత్వమే, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం అని తెలిపారు. అనంతరం వారి వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ ఆర్యవైశ్య మహా సంఘం తరఫున జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు కొండా ప్రవీణ్ శంకర్ మరియూ సభ్యులతో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, అమీన్, షాజహాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022


## జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా జగ్గంపేటలో ఆవిష్కరించిన పాటంశెట్టి




**నియోజకవర్గాల వారీగా “జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక” జనంలోకి జనసేన పోస్టర్ల పంపిణీ కార్యక్రమం**

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట, “జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక” జనసేన పార్టీ సింబల్ గాజు గ్లాసును మరియు జనసేన అధినేత చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రజలలోనికి బలంగా తీసుకెళ్ళేందుకు రూపొందించిన జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ గా జనసేన సింబల్ గాజు గ్లాసుతో కూడిన 15000 పోస్టర్లను ప్రచురించి కొన్ని నియోజకవర్గాలకు పంపిణీ చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల ఇంచార్జుల చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించే కార్యక్రమంలో భాగంగా గురువారం జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర జగ్గంపేటలో “జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక” రూపొందించిన 3 రకాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు, జనసైనికులు, మరియు శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నాయుడు నిమ్మకాయల పాల్గొనడం జరిగింది.

## ఉక్కు మనిషికి డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: పిఠాపురం: ఉక్కు మనిషి, మాజీ ఉప ప్రధాని దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్. దేశాన్ని ఏకం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుంది. సర్దార్ వల్ల బాయ్ పటేల్ దేశ స్వాతంత్ర్యం కోసం ఉక్కు సంకల్పంతో పోరాటం చేసి ఉక్కు మనిషిగా చరిత్రలో నిలిపోయారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్న దేశాన్ని తన సమర్ధతతో, శక్తియుక్తులతో ఏకం చేసి అఖండ భారత నిర్మాణం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుంది. దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమ స్పూర్తితో ఉక్కు మనిషిగా నిలిచారు. చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్న దేశాన్ని సమర్ధతతో, శక్తియుక్తులతో ఏకం చేసి అఖండ భారత నిర్మాణం సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే సాధ్యమైనది. ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం కోసం పోరాటం చేసిన సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్, స్వాతంత్రం వచ్చాక భారతదేశంలో వచ్చిన అతి పెద్ద సవాల్ భారతదేశం అనేక చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయే పరిస్థితి వస్తే అలాంటి పరిస్థితుల్లో ఈ బాధ్యతలను సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్నారు 500 సంస్థానాలుగా ఉన్న ఈ భారతదేశం సమైక్య భారతదేశంలో విలీనం చేయడానికి ఆయన చేసిన శ్రమ వర్ణించలేనిది, అదేవిధంగా చాలావరకు అన్నింటిని విలీనం చేశారు కానీ మూడు సంస్థానాలను మాత్రం విలీనం చేయడానికి వ్యతిరేకించాయి అందులో ఒకటి కాశ్మీర్, జొన్న గడ్డ, అదేవిధంగా అప్పటి సమైఖ్యాంధ్రలో నిజాం సంస్థానం వేరేగా ఉండేది ఈ నిజాం సంస్థానానికి అధిపతులుగా ఉన్న నిజాం నవాబులు భారతదేశంలో విలీనానికి వ్యతిరేకించారు. అటువంటి పరిస్థితుల్లో వారంతా కూడా పాకిస్తాన్లో కలవడానికి శ్రద్ధ చూపించారు. భారతదేశంలో హాట్ లాంటి హైదరాబాద్, అంటే నిజాం సంస్థానం పాకిస్థాన్లో కలిస్తే చాలా ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఉంటుందని గ్రహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వెంటనే సైనికుల ధళాన్ని అంతటిని తీసుకుని వచ్చి బై ఫోర్సు భారతదేశంలో విలీనం చేశారు. లేని పక్షాన ఈరోజు అనేక ఇబ్బందులు భారతదేశంలో కలిగి ఉండేవి. అదేవిధంగా ఈరోజు మనం చూస్తూ ఉంటే సర్దార్ వల్లభాయ్ పటేల్ నిరంకుశ పాలన నుంచి భారతదేశాన్ని ఎలా కాపాడారో.. అదేవిధంగా ఈరోజు మన నవయువ సర్దార్ వల్లభాయ్ పటేల్లాంటి మన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు కూడా ఎక్కడైతే నిరంకుశ పరిపాలన ఉందో అట్లాంటి వైయస్సార్సీపి పరిపాలన నుంచి కూడా రాబోయే ఎలక్షన్లో మన పవన్ కళ్యాణ్ గారు కాపాడతారని, రాబోయేవి మంచి రోజులని, జనసేన రోజులని జనం కోసం జనం స్వతంత్రంగా బయటకు వచ్చి తిరిగే రోజులు వస్తాయని డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ తెలియజేసారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసిన పిట్టా బాలు




శతఘ్ని న్యూస్: విజయనగరం: గజపతినగరం నియోజకవర్గం, గంట్యాడ మండలంలో కొండ తామరపల్లి గ్రామంలో చర్చి గోడకూలిన ఘటనలో ఇటీవల మర్రి నారాయణ రావు గాయాలు పాలయ్యారు. ఆ ఘటనను దృష్టిలో పెట్టుకొని, ఆయువకుడిని పరామర్శించి, గంట్యాడ మండలం జనసేన పార్టీ నుంచి ఐదువేల రూపాయలు ఆర్థికసహాయాన్ని పార్టీ యువనాయకుడు పిట్టా బాలు ఆధ్వర్యంలో గంట్యాడ జనసేన మండల అధ్యక్షులు సారాధి అప్పలరాజు, జనసేన నాయకుడు లక్కిడాం సర్పంచ్ వాసిరెడ్డి పవన్ చేతులమీదుగా అందించారు. పవన్ కళ్యాణ్ స్పూర్తితో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపడతామని యువనాయకులు పిట్టా బాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన యువనాయకులు అడపా రాంబాబు, జి.గౌరినాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు గుడివాక శేషుబాబు పరామర్శ



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ : నాగాయలంక మండలం, దిండి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు వరి కోతలు పనుల నిమిత్తం కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామానికి ఆటోలో వెళ్తుండగా మాచవరం గ్రామం వద్ద ఆగి ఉన్న ఆటో ను రొయ్య పిల్ల తీసుకు వెళ్ళే వ్యాన్ ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద బాధితులను అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అవనిగడ్డ ఏరియా ఆస్పత్రిలో పరామర్శించడం జరిగింది.

## తెలుగుజాతి గుండెల్లో పొట్టి శ్రీరాములుది శాశ్వత స్థానం: నెరేళ్ల సురేష్



శతఘ్ని న్యూస్: గుంటూరు: మద్రాస్ ప్రెసిడెన్స్ లో ఆంధ్రులకు ఎదురైన అ వ మా నా ల ను , అవహేళనలను కళ్లారా చూసి చలించిపోయిన పొట్టి శ్రీరాములు నా తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలి అంటూ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి తన తుది శ్వాస వరకు పోరాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాత, స్వతంత్ర సమరయోధుడు పొట్టి శ్రీరాములు తెలుగుప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని పొందారని గుంటూరు అర్బన్ జనసేన పార్టీ అధ్యక్షుడు నెరేళ్ల సురేష్ అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు 70 వ వర్ధంతి సందర్భంగా హిందూ కాలేజీ కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసీ ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెరేళ్ల సురేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టిన అసమాన అసాధారణ త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆశయాలను, ఆకాంక్షలను వల్లెవేయటం వరకే పరిమితమైన నాయకులన్న నేటి కాలంలో వాటిని అక్షరాలా ఆచరించిన ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తాను పుట్టింది వైశ్య కులంలో అయినా దళితుల, నిమ్న కులాల హక్కుల కోసం తుదికంటా పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త పొట్టి శ్రీరాములన్నారు. తొలుత గుంటూరు నగర జనసేన పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర నాయకులు బుడంపాడు కోటీ, త్రిపుర, వీర మహిళలు కవిత, ఆషా, సామ్రాజ్యం, మెహబూబ్ బాషా, రాధాకృష్ణ, శర్మ, పుల్లంసెట్టి ఉదయ్, సింగ్, సుబ్బారావు, శేషు, నవీన్ బందెల, దుర్గ ప్రసాద్, దలవాయు భార్గవ్, తోటకూర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022





## అశ్రునయనాలతో పలువురికి ఘన నివాళులర్పించిన శ్రీమతి బత్తుల



శతఘ్ని న్యూస్: సీతానగరం మండలంలో పలు గ్రామాలకు చెందిన కొంతమంది ఇటీవల కాలంలో స్వర్గస్తులు కాగా.. వారికి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి.. వారిలో ముందుగా..

★సీతానగరం గ్రామానికి చెందిన చాకూరి అనసూయ అనారోగ్యంతో నిర్యాణం చెందగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమెకు ఘన నివాళులు అర్పించడం జరిగింది..

★సీతానగరం మండలం, సింగవరం గ్రామానికి చెందిన పులిదిండి రాముడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి--- వారి ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా 5,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

★వంగలపూడి గ్రామానికి చెందిన కవులూరి వెంకట్రావు భార్య సూర్యవతి వైకుంఠ ప్రాప్తి పొందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించే ఆమెకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది..

★రాపాక ఎంపీటీసీ అభ్యర్థి కరణం భద్ర సోదరి ఇటీవల కాలంలో పరమపదించగా--- భద్ర ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది..

★సీతానగరం మండలం, రాపాక గ్రామంలో భారీశెట్టి వెంకటరమణ గారి కుమారుడు పోలియోతో బాధపడుతూ.. కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పడం జరిగింది..

★ఇనుగంటి వారి పేట గ్రామ వాస్తవ్యులు పెందుర్తి సత్యం గారు ఇటీవల స్వర్గస్తులు కాగ--- వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సత్యం గారికి అశ్రునయనాలతో నివాళులు అర్పించడం జరిగింది..

★ఇనుగంటి వారి పేట గ్రామంలో--- గాదరాడ శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా--- వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, నివాళులర్పించడం జరిగింది..

★శ్రీ సాయి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యం రామకృష్ణ (ఇనుగంటివారిపేట) ఇటీవల కాలంలో స్వర్గస్తులు కాగా.. వారికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పడం జరిగింది..

★ఇనుగంటి వారి పేట వాస్తవ్యులు మేడిశెట్టి శ్రీను తండ్రి మేడిశెట్టి సూర్యారావు ఇటీవల స్వర్గస్తులు కాగా వారికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పడం జరిగింది..

ఈ కార్యక్రమాల్లో మట్టా వెంకటేశ్వరరావు, మద్దాల ఏసుపాదం, ప్రశాంత్ చౌదరి, చీకట్ల వీర్రాజు, నాగవరపు సత్తిబాబు, చిక్కం నాగేంద్ర, పిండి వివేక్, బండి సత్య ప్రసాద్, కొండేటి సత్యనారాయణ, అనిల్, చిక్కం నాగేంద్ర, పిండి వివేక్, దార్ల వీరబ్రహ్మం, కుంచె లక్ష్మణరావు, దుల్ల అనిల్ షేక్ భాషా, పెంటపాటి శివ గాదరాడ శ్రీను, తోట అనిల్ వాసు ఇతర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.





## పలువురికి ఘన నివాళులర్పించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం, రాయుడుపాలెం గ్రామాలకు చెందిన పెంకే మహాలక్ష్మి, కర్రీ సుబ్బారావు, గొల్లపల్లి గంగశంకర్ లు ఇటీవల కాలంలో స్వర్గస్తులు కాగా.. వారికి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.




## జనసేన జనజాగృతి యాత్ర 30వ రోజు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ ఆదేశాల మేరకు జనసేన జనజాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి జనసేన కార్యక్రమంలో భాగంగా సీతానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరిచర్ల విజయ్ శంకర్ అధ్యక్షతన సీతానగరం మండలం, నాగంపల్లి గ్రామంలో జనసేన పార్టీ గాజు గ్లాసు & షణ్ముఖ వ్యూహం కరపత్రాలు ప్రతి ఇంటికి అందించడం జరిగింది. ప్రతి ఊరు, ప్రతి వీధి, ప్రతి ఇల్లు, ప్రతి మనిషి లో మార్పు రావాలని ఈ జన జాగృతి యాత్ర ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ వీరమహిళ కందికట్ల అరుణ కుమారి, సీతానగరం మండలం ప్రధాన కార్యదర్శి & దళిత నాయకులు చిడిపి నాగేష్మ, నాగంపల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు గాజుమోగ్గాలా, పెద్ద నవీన్, చిన్న నవీన్, నరేంద్ర జనసైనికులు, జనసేన పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది: దుగ్గిశెట్టి సుజయ్ బాబు





శతఘ్ని న్యూస్: నెల్లూరు: ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాయులు అని నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు కొనియాడారు. గురువారం పోటి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఆయన జనసేన నేతలతో కలిసి దుగ్గిశెట్టి సుజయ్ బాబు శ్రీరాముల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను నేటి యువత నెరవేర్చాలని కోరారు. తెలుగువారి న్యాయమైన హక్కు కోసం ఆత్మబలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. దళితులకు ఆలయప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటి కోసం కూడా అహింసాయుత పోరాటం చేసారన్నారు. నేడు వైసీపీ ఆర్యవైశ్యులను చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. పొట్టి శ్రీరాములును ఆరాధించే అర్హత ఆ పార్టీకి లేదని మండిపడ్డారు. జిల్లా అధికార ప్రతినిధి కరంపూడి కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యాడని కొనియాడారు. 1952 అక్టోబర్ 10 నుంచి 58 రోజులపాటు చెన్నైలో పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని గుర్తుచేశారు. డిసెంబర్ 15న ఆయన ఆంధ్రరాష్ట్రం కోసం అసువులు బాసి అమరజీవి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో పాటు, జిల్లా అధికార ప్రతినిధి కరంపూడి కృష్ణరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ అలియా, నగర ప్రధాన కార్యదర్శి వరకుమార్, నగర కార్యదర్శిలు షేక్ సాయిబాబా, అక్కిశెట్టి శ్రీధర్, కొల్లు కళ్యాణ్, నగర ఇన్చార్జులు సురేష్, రేవంత్, సుల్తాన్ బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022







## బోనకల్ జనసేన ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఫ్రూట్స్ పంపిణీ

శతఘ్ని న్యూస్: మధిర: బోనకల్ జనసేన పార్టీ మండల నాయకులు లక్కి శెట్టి సాయికుమార్ ఆధ్వర్యంలో బోనకల్ వృద్దాశ్రమంలో ఫ్రూట్స్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తాళ్లూరు డేవిడ్ తో పాటు లక్కీ శెట్టి సాయికుమార్ మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అని మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏదైతే సిద్ధాంతాలు మాకు నేర్పించారో అదేవిధంగా ప్రజా సమస్యల పైన పోరాడుతూ సమస్య ఎక్కడుందో అక్కడే మనం ఉండాలని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాడాలని మధిర నియోజకవర్గంలో జనసైనికులు గ్రామ గ్రామాన పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాల ప్రకారంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరెన్నో సేవాకార్యక్రమాలు చేసుకుంటూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన పార్టీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతం కావడానికి మధిర నియోజకవర్గ జనసైనికులు అందరు సిద్ధంగా ఉన్నారని, 2024లో జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చూడటమే మా ధ్యేయమని, మధిర నియోజకవర్గాన్ని జనసేన అడ్డాగా మారుస్తామని, మధిర గడ్డమీద జనసేన జెండాను ఎగరేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్, నరసింశెట్టి నరేష్ మండల నాయకులు పవన్, అద్దంకి సంతోష్ కుమార్, మచ్చ మనోజ్, మోదుగు తరుణ్, మోదుగు చంటి, దుర్గాప్రసాద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## 2023 వ నూతన సంవత్సర జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: మాడుగుల: గత కొన్ని సంవత్సరాలుగా మాడుగుల నియోజకవర్గంలో జనసైనికులు అందరూ కలిపి పవన్ కళ్యాణ్ చిత్రపటంతో క్యాలెండర్లు జనసైనికులు పంచేవారు. ఈ సంవత్సరం మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ జనసేన క్యాలెండర్ ను కె కోటపాడు మండల హెడ్ క్వార్టర్ లో సీనియర్ నాయకులు కుంచా అంజిబాబు ఆధ్వర్యంలో కె కోటపాడు మండల జనసైనికులు సమక్షంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ విజయం తథ్యమని ఈ క్యాలెండర్ ప్రతి జన సైనికుల కుటుంబాల్లోకి వెళ్లే విధంగా అతి త్వరలోనే క్యాలెండర్ డ్రైవ్ పేరుతో ప్రతి పంచాయతీలు కూడా ఈ క్యాలెండర్లు పంచే విధంగా కార్యక్రమం చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె కోటపాడు మండల జనసైనికులు మజ్జి ఈశ్వరరావు ,రాజు, గణేష్, శ్రీను, సూర్య, మూర్తి, వరహాల రాజు, ముత్యాలనాయుడు, రఫీ, గబ్బర్ సింగ్ ,ఉమా మహేష్, తాత నాయుడు, గౌతం, నాగూరు, నాయుడు , కోటి, పైడ్రాజు, సోమేశు, గంగాధర్, లోకేష్ , శివాజీ, గంగ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేరిసోముల శ్రీనివాసులుకు ఇమ్మడి కాశీనాథ్ పరామర్శ



శతఘ్ని న్యూస్: మార్కాపురం: ప్రకాశం జిల్లా, పొదిలి నందు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసేన పార్టీ పొదిలి మండల అధ్యక్షులు పేరిసోముల శ్రీనివాసులును గురువారం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరామర్శించారు. వారి వెంట ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ సాధిక్, లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ ఐనగంటి శైలజ, పొదిలి జనసేన యువ నాయకులు నాగార్జున, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని వెళుతున్న భార్యా భర్తలు బైక్ యాక్సిడెంట్ కు గురై ప్రక్కనే ఉన్న ముళ్ల పొదల్లో పడిపోగా.. అటుగా వెళుతున్న జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బాడిశ మురళీకృష్ణ తక్షణమే 108 కాల్ చేసి ముళ్ల పొదల్లో నుంచి వారి ఇరువురిని పాదాచారుల సహాయంతో 108 వాహనం ఎక్కించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది.

## అమరజీవి పొట్టి శ్రీ రాములుకు పాలకొండ జనసేన ఘననివాళులు



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, బొడ్లపాడు గ్రామంలో పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్బంగా పాలకొండ జనసేన ఆధ్వర్యంలో ఆయనకు ఘననివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా జనసేన జానీ మాట్లాడతూ తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి. శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు అలాంటి గొప్ప మనిషి, అమరజీవి త్యాగం చిరస్మరణీయం. పొట్టి శ్రీ రాములు గారు 70వ వర్ధంతి సందర్బంగా వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామంలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అలానే భారతదేశ తొలి హోమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్బంగా భారతదేశ స్వతంత్రం కోసం ఉక్కు సంకల్పంతో పోరాటం చేసి ఉక్కు మనిషిగా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన భారతదేశ ప్రజలు కోసం నిజాయితీగా ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకున్నారు అని జనసేన జానీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొడ్లపాడు గ్రామ ప్రజలు చిన్నా, పెద్ద ప్రజలు అందరూ పాల్గొని ఘన ఘననివాళులు అర్పించడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న భైరపురం జనసైనికులు


శతఘ్ని న్యూస్: హైదరాబాద్ కి చెందిన కుటుంబం గత కొంతకాలంగా ఇబ్బందుల్లో ఉందన్న విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా, మెరకముడిదాం, మండలం భైరపురం గ్రామ జనసైనికులు, జనసైనికుడు అగురు వినోద్ కుమార్, అతని స్నేహితులు వెంటనే హైదరాబాద్ వెళ్లి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆరువేల రూపాయల ఆర్థిక సహాయం, పళ్ళు అందజేసి పరామర్శించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని ఈ సందర్బంగా బరోసా ఇవ్వడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


శుక్రవారం, 16 డిసెంబర్ 2022




## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించిన అనుశ్రీ సత్యనారాయణ

శతఘ్ని న్యూస్: రాజమండ్రి సిటి, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక డీలక్స్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాజమహేంద్రవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుశ్రీతో పాటు నివాళులర్పించిన వారిలో తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి గెడ్డం నాగరాజు , ప్రధాన కార్యదర్శులు వెంకట పైడిరాజు, నల్లంశెట్టి వీరబాబు, కార్యదర్శులు గుణ్ణం శ్యాంసుందర్, అల్లాటి రాజు, విన్న వాసు, జనసేన పార్టీ యువ నాయకులు బయ్యపునీడి సూర్య మరియు విక్టరీ వాసు, నర్సపూడి రాంబాబు, తూట్ట హేమ దుర్గా, జెల్ల సతీష్ పాల్గొనడం జరిగింది.




## అనుశ్రీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా ఓటు అవగాహనా సదస్సు


శతఘ్ని న్యూస్: రాజమండ్రి సిటి, స్థానిక వీటి కాలేజ్ వద్ద జనసేన ఆధ్వర్యంలో ఓటు అవగాహనా మరియు నమోదు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ యువ నాయకులు బయ్యపు నీడి సూర్య ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది చాలా విలువైనది ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యార్థులకి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో యువకులకి అనుశ్రీ చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ గెడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శి పైడ్రాజు, నల్లంశెట్టి వీరబాబు , కార్యదర్శులు అల్లాటి రాజు, విన్న వాసు, గుణ్ణం శ్యాంసుందర్, కార్పొరేషన్ జాయింట్ సెక్రెటరీ దేవకివాడి చక్రపాణి, రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి ఏడిద బాబి, మరియు పల్లంటి సంజీవ్, విక్టరీ వాసు, మొండ్రేటి ప్రసాద్, మంచాల సునీల్, నర్సిపూడి రాంబాబు, హేమ దుర్గ మరియు సూర్య వారి మిత్రబృందం పాల్గొనడం జరిగింది.






## అమరజీవికి నివాళి అర్పించిన మైలవరం జనసేన

శతఘ్ని న్యూస్: మైలవరం: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నూజివీడు రోడ్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకు కారణమైన కారణజన్ముడు, అమరజీవి పొట్టి శ్రీరాములు గారు అని, అటువంటి త్యాగదనుల జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని, అప్పుడే ప్రశ్నించే తత్వం పెరుగుతుందని తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధులను, పొట్టి శ్రీరాములు లాంటి త్యాగధనులను కేవలం పేర్లకే పరిమితం కాకుండా వారి ఆశయాలను నేటి రాజకీయ నాయకులు నెరవేర్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. జనసేన పార్టీ అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమ పథకాలకు త్యాగదనుల, స్వాతంత్ర సమరయోధులు పేర్లను పెట్టడమే కాకుండా వారి ఆశయ సాధనకు పాటుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఆనం విజయ్ కుమార్, చిట్టిమాద వెంకటకృష్ణ, జనసైనికులు తోట మాధవరావు, గుర్రం వెంకటేశ్వరరావు, పుచ్చకాయల తిరుపతిరావు, కస్తాల రవికుమార్, కస్తాల పూర్ణచంద్రరావు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## అదిరిందయ్యా జగన్ రెడ్డి.. ప్రజా సమస్యలు గాలికి – డైవర్ట్ రాజకీయాలు జనాల్లోకి: గుడ్లూరు జనసేన




శతఘ్ని న్యూస్: గుడ్లూరు: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు మేరకు గుడ్లూరు మండల జనసేన ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ ప్రజాసమస్యలు పట్ల అవగాహన తెచ్చుకుంటున్నది. ఈ నేపథ్యంలోనే మాండౌస్ తుఫాన్ కారణంగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా మండల కేంద్రము నుంచి 2 కి.మీ దూరం లో ఉన్న ఎం.ఎస్.ఆర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడమైనది. అవసరం మేరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడం, రోడ్లు సరిగా లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలకే ఇళ్ళు మడుగులు అవుతున్నాయని ఈ పర్యటనలో స్థానికులు వాపోయారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో సరైన విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో పురుగు పుట్రా వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఈ ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరూ కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే, రెక్కాడితే గానీ డొక్క ఆడని పరిస్థితి. ఈ స్థితిలో పిల్లలు చదువుకోవడానికి 3 కి.మీ నడిచి రావలసిన పరిస్థితి, బస్ సౌకర్యం లేదు. ఇలాంటి చిన్న చిన్న మౌలిక సదుపాయాలు కూడా తీర్చలేని ఈ వైకాపా ప్రభుత్వాన్ని ఇంకా కొనసాగాలా లేదా ఇంటికీ సాగనంపాలా అని ప్రజలు నిర్ణయించుకోవాలి. సమస్యలు ఇబ్బడిముబ్బడిగా ఉంటే ముఖ్యమంత్రి గారేమో వచ్చే ఎన్నికల్లో 175 కి 175 సీట్లు ఎందుకు రావూ అంటున్నారు. అధికార పార్టీ నేతలు, రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే కనపడతారు, సమస్యలు పరిష్కారం కోసం కానరారు అని జనసైనికులతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడిచినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిజాయితీపరుడు, మంచి మనసు ఉన్న పవన్ కల్యాణ్ గారి నాయకత్వంలో జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలు గుర్తెరిగేలా చైతన్య పోరాటం చేయాలని గుడ్లూరు మండల జనసేన నిర్ణయించింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022








## పొట్టి శ్రీరాములుకు పిడుగురాళ్ల జనసేన ఘననివాళులు

శతఘ్ని న్యూస్: గురజాల: ఆంధ్రరాష్ట్ర అవతరణకు అసువులు బాసిన సంగోద్ధారకుడు, ఆంధ్రుల ఆత్మగౌరవం కాపాడే ప్రయత్నంలో తన ప్రాణాలను అర్పించిన వ్యక్తి, బాషాప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా.. గురువారం పిడుగురాళ్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జానపాడురోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో మండల ప్రధాన కార్యదర్శి చీదెళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో.. జనసేన నాయకులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆనాడు ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం తెలుగు వారి అందర్నీ ఏకం చేయటానికి కులమతాలకతీతంగా తన ప్రాణాల సైతం తృణప్రాయంగా భావించి, అసలు బారిన అమరుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారని, గాంధీ గారి బాటలో సత్యం, అహింస, హరిజనోద్ధరణ, అనే అంశాలను ఆయుధాలుగా భావించి, జీవితాంతం అమలుపరిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు, ఆయన ఏ ఉద్దేశంతో అయితే భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యం పోసిన వ్యక్తిని, ఆంధ్ర రాష్ట్రం అవతరించడానికి ఆయన ప్రాణం సైతం త్యాగం చేసి తెలుగు వారందరి గుండెల్లో అమరజీవిగా నిలిచిపోయారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, పిడుగురాళ్ల మండల ఉపాధ్యక్షులు పెడకొలిమి కిరణ్ కుమార్, మండల కార్యదర్శి షేక్ గఫూర్, గుర్రం అశోక్, కాశి, కొమ్మ అశోక్, కొత్త శ్రీనివాసరావు, రాజారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

## జనసేన నాయకులను అభినందించిన పిడుగురాళ్ల స్థానికులు



శతఘ్ని న్యూస్: పిడుగురాళ్ల పట్నంలోని నాలుగో వార్డ్ అంబేద్కర్ కాలనీ నందు కలవట్లు నిర్మించాలని, బోరింగ్ పంపు రిపేర్ చేయించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 18న మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, మా విజ్ఞప్తిని స్వీకరించి ఆ సమస్యను పూర్తిచేసిన మున్సిపల్ అధికారులకు, సహకరించిన జనసేన నాయకులకు జనసైనికులకు జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కాసిం సైదా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకులను స్థానికులు అభినందించారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజలకు అండగా ఉండే పార్టీ జనసేన




శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గం: ఎదురువారిపాలెం గ్రామానికి రహదారిని నిర్మించినందుకు జనసేన పార్టీకి, అధికారులకు ఎదురువారిపాలెం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో చెన్నిపాడు పంచాయతీలో ఎదురువారిపాలెం గ్రామంలో కొన్ని రోజుల క్రితం పర్యటించి ఆ గ్రామ సమస్యలు తెలుసుకోవడం జరిగింది, ఈ గ్రామం ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు దాటింది, ఆ గ్రామంలో 100 కుటుంబాలు వారు దాదాపు 500 నుండి 700 వరకు ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు, వారంతా మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులకు మేము గుర్తుకు వస్తున్నాము తర్వాత మమ్మల్ని పట్టించుకునే వారు లేరని వారి సమస్యలను విన్నవించుకున్నారు. మా ఊరిలో మంచినీటి సదుపాయం లేదు, మంచినీటి సదుపాయం కోసం వాటర్ ట్యాంక్ ని నిర్మిస్తామని డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని, అంగన్వాడి స్కూల్ ని కూడా నిర్మిస్తామని, 1వ తరగతి నుండి 5 తరగతుల వరకు ఉన్న ఎలిమెంటరీ స్కూల్ కి చుట్టూ ప్రహరీ గోడను నిర్మిస్తామని, గ్రామంలో సిసి రోడ్లు వేస్తామని, ఇల్లు లేనివారికి ఇల్లు కూడా కట్టిస్తామని హామీలిచ్చి, చెన్నిపాడు నుండి ఎదురువారిపాలంనకు రావడానికి మూడు కిలోమీటర్ల మేర ఉన్న ప్రధాన రహదారిని నిర్మిస్తామని చెప్పి ఈరోజు నాయకులు మొహం చాటేస్తున్నారు అని ఆ గ్రామ ప్రజలంతా జనసేన నాయకులు పర్యటించినప్పుడు వారితో చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో అయితే ఈ రహదారిలో రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి నెలకొంది. మా ఊరిని అభివృద్ధి పరచాలంటే జనసేన ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు అంటున్నారు. మా ఊరు ఏర్పడి 30 సంవత్సరాలు దాటింది ఇప్పటివరకు సరైన రోడ్లు లేవు, మంచినీటి సదుపాయాలు లేవు, కనీసం వీధి లైట్లు లేవు, వర్షాకాలం వస్తే ఊరు దాటి బయటకు రావాలంటే చాలా కష్టంగా మారుతుంది, ఇలాంటి అంధకారమైన పరిస్థితుల్లో ఈ గ్రామంలో ప్రజలు నివసిస్తుంటే అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ హయాంలో తర్వాత టిడిపి హయాంలో తర్వాత వైస్సార్సీపీ నాయకులు కూడా ఈ గ్రామంలో పర్యటించి మీ గ్రామానికి సంబంధించి అన్ని అభివృద్ధి పనులు మేము చేసి పెడతామని నమ్మబలికి ఓట్లు వేయించుకొని సీట్లు గెలిచిన తర్వాత మొహం చాటేస్తున్నారు, మమ్మల్ని గుర్తించి మా గ్రామాన్ని అభివృద్ధి చేయండి అని జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్ తో ఆ గ్రామ ప్రజలు ఆవేదనతో తెలియజేశారు, ఈ ఎదురువారిపాలెం గ్రామాన్ని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పట్టించుకుని అభివృద్ధి చెయ్యాలని జనసేన నాయకులు డిమాండ్ చేసి ఆ గ్రామ సమస్యలు మొత్తాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అధికారులు వెంటనే స్పందించి ఖచ్చితంగా ఎదురువారిపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని జనసేన పార్టీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది, అధికారులు చెప్పినట్టుగానే ఈరోజు ఆ గ్రామంలో ఉన్న ప్రధాన రహదారిని నిర్మించి, అదే విధంగా వాటర్ ట్యాంక్ ని కూడా నిర్మించడం జరిగింది, జనసేన పార్టీ ప్రజా సమస్యల మీద నిత్యం పోరాటం చేస్తూ ఉంది, ప్రజలకు అండగా ఉంది అని ఆ గ్రామ ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తపరిచారు, అధికారులకు మరియు జనసేన పార్టీ నాయకులకు ఆ గ్రామ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## నెలలు గడుస్తున్నా పూర్తి కానీ రోడ్డు నిర్మాణం : పోట్నూరు లక్ష్మునాయుడు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం సూర్యనారాయణ పురం నుండి వయా నడుపూరిపేట, రౌతుపేట గ్రామం వరకు ప్రభుత్వం రోడ్డు అమలు చేసి నల్లపిక్కా వేయడం జరిగి 11నెలలు గడిచినా ఇంతవరకు ఆరోడ్డు పూర్తిచేసి బాగుచేసిన దాఖలా కనిపించలేదు. ఆరోడ్డు పై రాకపొకలకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇప్పటికైనా స్పందించి రోడ్డు పనులు వేగవంతం చేస్తారని రౌతుపేట జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం





శుక్రవారం, 16 డిసెంబర్ 2022



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022









SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 16 డిసెంబర్ 2022

